క్లుప్తంగా

ప్రతిభావంత విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



ప్రశంసా పత్రాలతో ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఉరవకొండ: మండలంలోని ఆమిద్యాల ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా మాదిరి పార్లమెంట్‌పై వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, మ్యాప్ పాయింటింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను శుక్రవారం ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రామమోహన్ చేతుల మీదుగా కాకినాడకు చెందిన క్రియ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యా అభివృద్ధికి క్రియా సంస్థ సహకారం మరవలేనిదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, రమణమ్మ, బండి శ్రీనివాసులు, అజయ్‌కుమార్, పద్మజ, రేణుకాదేవి, సురేష్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి రాజేష్ కుమార్ డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండే చోట, కొళాయిల దగ్గర పరిశుభ్రతను పాటించాలని సూచించారు. రోడ్లపై నీరు ఎక్కువగా నిల్వ ఉండే చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. ఇలా చేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెందవని, తద్వారా సీజనల్ వ్యాధులు సోకవన్నారు కార్యక్రమంలో వైద్యసిబ్బంది మరీ, నాగమణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక గవిమఠం ఆవరణతో పాటు ఎడిషన్ స్కూల్‌లో ఉరవకొండ ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆయుష్ కమిషనర్ నివాస్, ఆయుష్ ప్రాంతీయ సంచాలకుడు కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉచిత మెగా ఆయుర్వే వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఆయుర్వేదిక్ వైద్యాధికారి డాక్టర్ ఎస్‌ఎండీ షఫీ మాట్లాడుతూ పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయని పిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు వచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

కల్వర్టు పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న అధికారులు

కణేకల్లు: బళ్లారి–గుండ్లపల్లి మార్గమధ్యంలో యర్రగుంట వద్ద రూ.1.25 కోట్లతో నిర్మించ తలపెట్టిన రెండు కల్వర్ట్ పనులను శుక్రవారం ఆర్‌అండ్‌బీ ఈఈ వి.రాజగోపాల్, డీఈఈ రవి శంకర్ పరిశీలించారు. బెడ్డింగ్ పనులు పూర్తై కాంక్రీట్ పిల్లర్ల నిర్మాణం జరుగుతున్నాయి. మే నెలాఖరుకు పనులు పూర్తి కానున్నట్లు వారు తెలిపారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ సత్యనారాయణరెడ్డికి సూచించారు. అనంతరం యర్రగుంట గ్రామంలో పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. 90 శాతం మేర పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయించి కొత్త భవనాన్ని ప్రారంభిస్తామన్నారు.

వేసవి శిబిరానికి సహకరిస్తాం



ఎంఈఓను కలసి సమ్మర్ క్యాంపు వివరాలు అందజేస్తున్న గ్రంథాలయ అధికారి

వజ్రకరూరు: స్థానిక గ్రంథాలయంలో మే 8 నుంచి నిర్వహించే వేసవి శిబిరానికి అన్ని విధాలా సహకరిస్తామని ఎంఈఓ ఎర్రిస్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆయనను గ్రంథాలయ అధికారి మునెమ్మ కలిసి సమ్మర్ క్యాంపు నిర్వహణ, విద్యార్థుల హాజరు తదితర వాటిపై చర్చించారు. ఆమె మా ట్లాడుతూ మే 8 నుంచి 16వ తేదీ వరకూ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని ఎంఈఓను కోరారు. ఎంఈఓ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు జయప్రదానికి సహకరిస్తామన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమ కాంతులు

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



కల్లుహోళలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలతో గడప గడపలో సంక్షేమ కాంతులు విరజిమ్ముతున్నాయని ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కల్లుహోళ గ్రామంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అధికారులు, నాయకులతో కలసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందేలా సీఎం జగనన్న పాలన కొనసాగిస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు వంద శాంతం నెరవేర్చిన జగనన్నకే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఉంటుందన్నారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైస్ జగనన్నకే దక్కిందని, అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకాలు ప్రజలకు అందించడంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, సున్నా వడ్డీ, వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద పరిహారం వంటి పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఈ నాలుగేళ్లలో రూ.లక్ష నుంచి రూ. 3 లక్షలకుపైగా లబ్ధి చేకూరిందని విప్ వివరించారు. గత టీడీపీ పాలన, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన తేడాలను ప్రజలు గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని విప్ కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ విజయమ్మ, జెడ్పీటీసీ నీలవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ పవిత్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, ఈరన్నగౌడ్, నబీసాబ్, బసవరాజు, వంశీ, గాధిలింగ, వన్నూరుస్వామి, సర్మస్, అధికారులు పాల్గొన్నారు.

నేడు వేపరాలలో..

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాల గ్రామంలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో ఉదయం 6 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

1న మెగా రక్తదాన శిబిరం



కాపు భారతి

రాయదుర్గం: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మే 1న రాయదుర్గం ఏరియా ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయం వద్ద ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలంతా పెద్దఎత్తున భాగస్వామ్యులై శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. రెడ్‌క్రాస్ ఈసీ మెంబర్లు, సభ్యులు ఊరూరా అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఊపిరి ఉన్నంత వరకు రాయదుర్గం ప్రజలకు సేవ చేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. భర్త విప్ కాపు రామచంద్రారెడ్డి పాలకుడిలా కాకుండా ప్రజలకు సేవకుడిగా ఉండాలనే కోరుకుంటారన్నారు. రాయదుర్గం చరిత్రలోనే ఇప్పటి వరకు ఎవరూ చేపట్టని విధంగా 7,500 మందికి ఉచిత వివాహాలు, సుమారు 4,000 మందికి కంటి ఆపరేషన్లు చేయించామన్నారు.వికలాంగులకు ట్రై సైకిళ్లు, విద్యార్థులకు బస్సు సౌకర్యం, ఏడాది పాటు ఉచితంగా బస్సు పాసులు, ఉచిత అంబులెన్సులు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే కరోనా సమయంలో ఆస్పత్రిలో రూ.10 లక్షలు విలువచేసే ఆక్సిజన్ ప్లాంట్, రూ.లక్షలు ఖరీదు చేసే శానిటైజర్లు, మాస్కులు, సబ్బులు, పారిశుధ్య కార్మికులు, ఏఎన్‌ఎం, పోలీసులు, ఇతర వర్గాల వారికి నిత్యావసర సరుకులు అందించామన్నారు. తాము చేసే పనులను ఓర్వలేక టీడీపీ హయాంలో గత పాలకులు అడ్డంకులు సృష్టించారన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టండి



మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న

కళ్యాణదుర్గం: పిల్లల పోషణపై దృష్టి పెట్టాలని సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న సూచించారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. గ్రామంలో మహిళా పోలీసులు రోజూ అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించాలన్నారు. బాల్య వివాహాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. అనాథ పిల్లల కోసం కేంద్రం ప్రవేశ పెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై అవగాహన కల్పించి దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అర్బన్ సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

రాయదుర్గంటౌన్: స్థానిక పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్‌లో శనివారం ఉదయం 10.30 గంటలకు కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. సమావేశంలో పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

వజ్రకరూరు: మండలంలోని చాబాల సబ్‌సెంటర్ వద్ద శనివారం ఉరవకొండ లయన్స్‌క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పం చు మల్లెల జగదీష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.. మెరికలు



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీదేవి

గుమ్మఘట్ట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మెరికల్లా ఉన్నారని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. మండలకేంద్రంలోని పాఠశాలలో తల్లిదండ్రులతో 'బడివైపు ఒక అడుగు' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులను సమర్థవంతంగా సమకూర్చడంతో విద్యార్థులు ఆణిముత్యాల్లా రాణుతేలుతున్నారన్నారు. తల్లిదండ్రుల సలహాలు, సూచనలను స్వీకరించారు. తల్లిదండ్రులకు ఆటలపోటీలు, విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రగతి నివేదిక, సాధించిన విజయాలను చదివి వినిపించారు.

తండ్రీకొడుక్కు కన్నీటి వీడ్కోలు

రాయదుర్గంటౌన్: గొల్లపల్లి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకు షేక్షావలి, షరీఫ్ దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. మృతదేహాలకు శుక్రవారం అంత్యక్రియలు జరిగాయి. బంధువులు, స్నేహితులు, కాలనీవాసులు, ముస్లింలు వారికి కన్నీటి వీడ్కోలు పలికారు. పట్టణంలోని ఫిర్దోస్ మసీదులో జనాజా నమాజ్ అనంతరం సమీపంలోని ఖబరస్థాన్‌లో వారిని ఖననం చేసి దువా పఠించారు. కుమారుడు సలీం(18 నెలల బాలుడు) వైద్యం కోసం కర్ణాటకలోని ఊడెం గ్రామానికి తండ్రి షెక్షావలి ద్విచక్రవాహనంపై వెళుతుండగా గొల్లపల్లి వద్ద లారీ ఢీకొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. జనాజాలో తండ్రితో పాటు చిన్నారి మృతదేహాలు తరలిస్తున్న దృశ్యం ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

కూల్ కూల్‌గా...తాటిముంజలు



రాయదుర్గంటౌన్: ఎండలు మండుతున్నాయి. వేడిమి నుంచి కాపాడుకోవడానికి ప్రజలు చల్లని పానీయాలు, కొబ్బరి బోండాలు, మజ్జిగలతో సేద తీర్చుకుంటున్నారు. అలాగే శరీరంలోని అధిక ఉష్ణోగ్రతను నియంత్రించే దివ్య ఔషధమైన తాటిముంజలపై ప్రజలు ఆసక్తి కనుబరుస్తున్నారు. కేవలం వేసవి కాలంలో మాత్రమే తాటిముంజలు మార్కెట్‌లో అందుబాటులో వస్తాయి. జిల్లాలోని ఆత్మకూరు మండలం వై.కొత్తపల్లి గ్రామంలో తాటిముంజలు అధికంగా ఉంటాయి. అక్కడి నుంచి రైతులు, కూలీలు నేరుగా గంపల్లో తాటిముంజలను వేసుకుని వెళ్ళి వివిధప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. తాటి ముంజల వల్ల ఉష్ణోగ్రత తగ్గడంతో పాటు కడుపు పుండ్లు, అల్సర్ లాంటి వాటికి కూడా ఉపయోకరంగా ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు.

సరుకులు సక్రమంగా పంపిణీ చేయండి



మాట్లాడుతున్న తహసీల్దార్ మారుతి

రాయదుర్గం రూరల్: నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలకు తావివ్వొద్దని తహసీల్దార్ మారుతి సూచించారు. స్థానిక రెవెన్యూ సమావేశ భవనంలో శుక్రవారం పట్టణ, మండల స్టోర్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసర సరుకులు సక్రమంగా అందించాలన్నారు. ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలని ఎండీయూ ఆపరేటర్లకు సూచించారు. కార్డుదారులు డీలర్ల నుంచి రసీదులు అడిగి తీసుకోవాలన్నారు. తూకాలు తక్కువ వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని డీలర్లకు సూచించారు. ప్రతి నెలా సకాలంలో డీడీలు చెల్లించి , బఫర్ మిగలకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, ఎంఎల్ఎస్ పాయింట్ స్టాకిస్ట్ సుధాకర్, ఆర్ఐ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య'కు రేపే చివరి తేదీ

కుందుర్పి: కేంద్ర ప్రభుత్వం అనాథ పిల్లల సొకర్యార్థం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించిన దరఖాస్తుకు ఆదివారం చివరితేదీగా ఎంపీడీఓ నారాయణస్వామి, సీడీపీఓ వనజా అక్కమ్మ సూచించారు. ఈ పథకానికి 18 ఏళ్ల లోపు వయసు కలిగి తల్లిదండ్రులు లేని అనాథలు, కోర్టు ద్వారా విడాకులు పొంది ఉన్న వారి పిల్లలు, తండ్రిలేని పిల్లలు అర్హులన్నారు. ఆదివారం సాయంత్రంలోగా అన్ని వివరాలతో కూడిన దరఖాస్తులను ఆయా గ్రామ సచివాలయ మహిళా పోలీసులకు లేదా అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేయాలని వారు సూచించారు.

నేడు వాహనాల వేలం

బొమ్మనహాళ్: అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటలకు పోలీస్ స్టేషన్ వద్ద వేలం నిర్వహిస్తామన్నారు. 8 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు, ఒక ఆటో వేలం వేస్తామని, ఆసక్తి ఉన్న వారు రూ. 3 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

పంట రుణాలు రెన్యూవల్ చేసుకోండి

వజ్రకరూరు: మండలంలోని భారతీయ స్టేట్ బ్యాంకు పరిధిలో పంట రుణాలను రైతులు రెన్యూవల్ చేసుకోవాలని మేనేజర్ హుసేనయ్య సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వజ్రకరూరు స్టేట్‌బ్యాంకు పరిధిలో ఐదు వేల మంది రైతులకు పంటు రుణాలు మంజూరు చేశామన్నారు. సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకుంటే ప్రభుత్వం నుంచి పావలావడ్డీతోపాటు రాయితీలు, ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, నష్ట పరిహారం పొందవచ్చన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డితోనే జనరంజక పాలన





గుమ్మఘట్ట: దేవరెడ్డిపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న కాపు భారతి, కళ్యాణదుర్గం:ఎం. వెంకటంపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



కుందుర్పి: జంబుగుంపల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



బ్రహ్మసముద్రం : కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉరవకొండ: అంబేద్కర్ నగర్‌లో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం చేపడుతున్న జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీలు

గుమ్మఘట్ట/కళ్యాణదుర్గం/కుందుర్పి/బ్రహ్మసముద్రం/ఉరవకొండ/వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. మండలంలోని దేవరెడ్డిపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎంత లబ్ధి చేకూరింది. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎంత లబ్ధి చేకూరిందని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబాలను ఆర్థికంగా లబ్ధి చేకూరివుంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. ఎవరు ఎన్నికుట్రలు చేసినా 2024లో జగనన్నే సీఎం అవుతారన్నారు. మోసం చేసే టీడీపీని నమ్మరాదని ఆమె హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఈరన్న, అరుణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథ, మాజీ సర్పంచ్ వెంకటేశులు, నాయకులు సత్తిరెడ్డి, హనుమంతరెడ్డి, మోహన్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, వన్నూరప్ప, శివానంద తదితరులు పాల్గొన్నారు.

- కళ్యాణదుర్గం మండలంలోని ఎం.వెంకటంపల్లిలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రూరల్ మండలం కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు షేక్ రియాజ్ శ్రావణి, నాగార్జున, వలంటీర్లు పాల్గొన్నారు.
- కుందుర్పి మండలంలోని జంబుగుంపల, తూముకుంట గ్రామాల్లో నిర్వహించిన జగననేన మా భవిష్యత్ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ఈ.రాము, ఎంపీటీసీ బసవరాజు, నాయకులు తిమ్మరాజు, గంగాధర సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.
- బ్రహ్మసముద్రం మండలంలోని వేపులపర్తిలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, నాయకులు తిప్పారెడ్డి, ఎల్లప్ప, శరణప్ప, మహలింగ తదితరులు పాల్గొన్నారు.
- ఉరవకొండ పట్టణంలోని సచివాలయం–3 పరిధిలోని అంబేద్కర్ నగర్‌తో పాటు మూగబసవన్నకట్ట ఎస్సీ కాలనీల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, ఎంపీటీసీ వెంకటేష్, నాయకులు బ్యాళ్ల ప్రసాద్, ప్రకాష్, రామాంజనేయులు, పెన్నయ్య, ఆనంద్, శంకరయ్య, జయరాం తదితరులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో సర్పంచు మోనాలిసా, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాకెట్లబాబు, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు, కిసాన్ సెల్ కార్యదర్శి రఘుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల కిరణ్, ఎస్సీసెల్ కార్యదర్శి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



వజ్రకరూరు: జగనన్నే మాభవిష్య త్తు కార్యక్రమం నిర్వహిస్తున్న సర్పంచు మోనాలిసా, నాయకులు

చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ

కుందుర్పి: మండుటెండల్లో చిరువ్యాపారాలు చేస్తున్న వారికి శుక్రవారం ఎస్కే చారిటబుల్ ట్రస్టు, అభయ ఫౌండేషన్ సభ్యులు గొడుగులను పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకుడు లెనిన్‌బాబు, ప్రతినిధులు ట.రాజు, లక్ష్మణమూర్తి, రాధాకృష్ణ, దిలీప్, శ్రీకాంత్, బొమ్మలింగ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినిలు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ సాధించారని ఎస్ఓ మంజుల శుక్రవారం తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపులో చదువుతున్న 21 మంది విద్యార్థులకు గాను 19 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. మొదటి సంవత్సరం ఇంటర్ బైపీసీ గ్రూపులో 440 మార్కులకు గాను రక్షిత 381 మార్కులు, అనూష 373 మార్కులు, మాలిని 372 మార్కులతో సత్తా చాటారు. ఇంటర్ రెండో సంవత్సర ఫలితాల్లో 33 మంది విద్యార్థులకు గాను 16 మంది ఉత్తీర్ణులయ్యారన్నా. ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారిలో 1000 మార్కులకు గాను విద్యార్థిని గౌతమి 899 మార్కులు, గంగోత్రి 890 మార్కులు, నందిని 880 మార్కులను సాధించారన్నారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

కళ్యాణదుర్గం: పట్టణంలోని రాచప్పబావి వీధికి చెందిన పూజారి నరసింహమూర్తి భార్య భానుప్రియ (28) విద్యుదాఘాతంతో మృతి చెందింది. పోలీసుల వివరాల మేరకు.. శుక్రవారం రాత్రి వర్షం పడుతుండడంతో ఆమె ఇంటి బయటకు వచ్చింది. అదే సమయంలో ఇంట్లోకి సరఫరా అవుతున్న కరెంట్ వైరు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. వారికి కూతురు, కుమారుడు ఉన్నారు. ఆమె భర్త సాయిబాబా ఆలయంలో పూజారిగా పనిచేస్తున్నాడు. మూడేళ్ల కిందట జీవనోపాధి కోసం వారు కర్ణాటక నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. ఎస్ఐ నాగమధు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.